V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

శనివారం,
జూన్ 28, 2025

సంపుటి : 2 | సంచిక :53 పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




డా॥ కాచం సత్యనారాయణ
CMD

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి చేయాలి



- అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలి
- 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు 24గంటల ఉచిత విద్యుత్
- ఆర్థిక శాఖ ద్వారా విద్యుత్ సంస్థలకు సంవత్సరానికి రూ. 12,500 కోట్లు చెల్లింపులు
- గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసేందుకు కార్యాచరణ చేపట్టాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** రాష్ట్రంలో రాబోయే ఐదు నుండి పది సంవత్సరాలకు ఏర్పడనున్న విద్యుత్తు డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ప్రజాభవన్‌లో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, జెన్‌కో డైరెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష సమావేశం నిర్వహించారు. 2023 లో మార్చ్?లో వచ్చిన 15,497 మెగావాట్ల పీక్ డిమాండ్, 2025 మార్చిలో వచ్చిన 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని 2029-30 సంవత్సరం మిగతా 2లో...

### పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి



- జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్



**హైదరాబాద్,జూన్27 విశ్వంభర :** మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారత రత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో మిగతా 2లో...



### ఐఏఎంసీకు భూ కేటాయింపులు రద్దు

- భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీఓను కొట్టేసిన హైకోర్టు

**విశ్వంభర, హైదరాబాద్:** అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)కు చేసిన భూ కేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. శేరిలింగంపల్లి మిగతా 2లో...

## ప్రజల మన్ననలు పొందేలా ఇంజనీర్లు పనిచేయాలి

- ఆర్ అండ్ బి శాఖకు మంచి పేరు తెచ్చేలా వ్యవహరించాలి
- ఏ శాఖలో లేని విధంగా ప్రత్యేకంగా ప్రమోషన్స్ ఇప్పించాను
- మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచేయాలి
- ప్రమోషన్ పొందిన ఇంజనీర్లతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:**రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖను పటిష్ట పరిచేందుకు ఆర్ అండ్ బి, సిని మాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్ని రకాల చర్యలు చేపడుతున్నారు. ఆర్ అండ్ బి శాఖ బలోపేతం పై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి అందుకు అనుగుణంగా పలు కీలక నిర్ణయాలకు శ్రీకారం చుట్టారు. గతంలో పెద్ద ఎత్తున ఏ.ఈ, డి.ఈ, ఈ.ఈ, ఎస్.ఈ, సి.ఈ ఇంజనీర్లకు ప్రమోషన్స్ పోస్టింగ్ ఇస్తూ శాఖ పరమైన నిర్ణయం మిగతా 2లో...



### నలుగురు ఉద్యోగులపై వేటు

- ఎయిరిండియా విషాదం వేళ ఆఫీస్‌లో పార్టీ
- వీడియోలు సోషల్ మీడియాలో వైరల్
- చర్యలకు ఉపక్రమించిన సంస్థ

వివరాలు 2లో

## కవితతో కేంద్రమంత్రి అథవాలే భేటీ

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై జరిగిన చర్చ
- అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదించడానికి చొరవ తీసుకోవాలి
- వినతిపత్రం అందించిన కవిత



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో కేంద్ర సామాజిక, న్యాయశాఖ సహాయ మంత్రి రాందాస్ అథవాలే భేటీ అయ్యారు. హైదరాబాద్‌కు విచ్చేసిన ఆయన కవిత ఆహ్వానం మేరకు శుక్రవారం ఆమె నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి చేస్తున్న బీసీ ఉద్యమం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే మిగతా 2లో...

## పూరీలో జగన్నాథ రథయాత్ర ప్రారంభం



- భారీగా తరలివచ్చిన భక్తులు

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** ఒడిశాలోని పూరిలో జగన్నాథుని రథయాత్ర శుక్రవారం ప్రారంభమైంది. ఈ యాత్ర జగన్నాథ ఆలయం నుంచి గుండిచా టెంపుల్ వరకు సాగనుంది. 12 రోజుల పాటుఈ కార్యక్రమం జరగనుండగా మొదటి రోజు భక్తులు భారీగా తరలివచ్చారు. ముందుగా బలభద్రుని రథాన్ని లాగారు. ఆ తర్వాత సుభద్ర, జగన్నాథుల రథాలను లాగారు. ఈ యాత్ర శనివారం గుండిచా ఆలయానికి మిగతా 2లో...



### బల్కంపేట దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఏర్పాటు

- 13 మంది సభ్యులతో ఏర్పాటైన బోర్డు
- ఉత్తర్వులు జారీచేసిన దేవాదాయ శాఖ

వివరాలు 2లో

## ప్రపంచ పోలీస్ క్రీడలకు భారత్ ఆతిథ్యం

- ఈ క్రీడలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ వేదిక అవనుంది
- ఈ అవకాశం దక్కడం దేశానికే గర్వకారణం
- కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా



**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** భారత్ మరో అంతర్జాతీయ క్రీడలకు అతిధ్యం ఇవ్వనుంది. 2029లో జరగనున్న ప్రతిష్టాత్మక ప్రపంచ పోలీస్ గేమ్స్‌కు ఇండియా అతిధ్యం ఇవ్వనున్నట్టు కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షాప్రకటించారు. ఈ క్రీడలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ వేదిక అవనుందని, ఈ అవకాశం దక్కడం దేశానికే గర్వకారణం అని పేర్కొన్నారు. ప్రపంచ మిగతా 2లో...

### యువ జర్నలిస్టు స్వేచ్ఛ ఆత్మహత్య



**విశ్వంభర, హైదరాబాద్: :** యువ జర్నలిస్టు స్వేచ్ఛ(40) అర్ధాంతరంగా తనువు చాలించింది. టీ న్యూస్ చానెల్ జర్నలిస్టుగా పని చేస్తున్న స్వేచ్ఛ శుక్రవారం రాత్రి రాం నగర్ సమీపంలోని జవహర్ నగర్‌లోని తన నివాసంలో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడిందని పోలీసులు తెలిపారు. ఆత్మహత్య అని పోలీసులు చెబుతున్నప్పటికీ మిగతా 2లో...

### అమ్మమ్మను పెళ్లి చేసుకున్న మనవడు..

- భర్త పోయాక ఒంటరైన సుల్తానా ఖటూన్
- ఆసమయంలో ఎమోషనల్‌గా దగ్గరైన మనవడు ఇర్ఫాన్
- కమ్యూనిటీ వ్యతిరేకించినా ఒక్కటైన వారిద్దరు



వివరాలు 2లో



### రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాల తొలగింపు వ్యవహారం

- ఆర్ఎస్ఎస్ నేత వ్యాఖ్యలతో ముసుగు తొలగిందన్న రాహుల్

వివరాలు 2లో



### విమాన ప్రమాద బాధితులకు సాయం

- ట్రస్ట్‌ను ఏర్పాటు చేసే యోచనలో టాటా

వివరాలు 2లో